సర్కారు రథసారదులై గెలుపే మీ లక్ష్యంగా పనిచేయండి

స్పీకర్ తమ్మినేని పిలుపు

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్రంలో ప్రజా పథకాలు పంపిణీలో యావత్ భారతదేశానికే ఆదర్శవంతంగా నిలిచే జగనన్న సర్కారుకు మీరే రథసారదులై గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం పొందూరు మండల కేంద్రం ఎంపిడిఓ కార్యాలయం వద్ద వై.యస్.ఆర్. పెన్షన్ కానుక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 64 లక్షల పెన్షన్లు అందించడం జరిగిందన్నారు. ప్రతిపక్షాలు నిజాలు తెలుసుకోకుండా అవాకులు చవాకులు మాట్లాడటం సరికాదన్నారు. పెన్షన్లకు నెలకు 1765.04 కోట్ల రూపాయల లబ్ధిదారులకు అందిస్తున్నట్లు వివరించారు. పారదర్శకమైన పాలన ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందు తున్నట్లు చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో 3,17,901 మందికి రూ.86.11 కోట్ల రూపాయలు అందు తున్నట్లు వివరించారు. పార్టీ పరిశీలకులు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన సౌకర్యం అందించాలన్న దృక్పథంతో ప్రతి సచివాలయంలోనూ ముగ్గురు కోఆర్డినేటర్లను నియమకం జరిగిన దరిమిలా వారు బాధ్యతలు మరింతగా పనిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన నేత చిరంజీవి నాగ్, ఎంపీపీ కిల్లి ఉషారాణి, జడ్పిటిసి లోలుగు కాంతారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రామమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు వప్పల రమేష్ కుమార్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గుడ్ల మోహన్ రావు, టౌన్ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు, వైస్ ఎంపీపీ వందాన వెంకటరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, మండల మహిళా అధ్యక్షురాలు తమ్మినేని కృష్ణకుమారి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బడాన సునీల్, వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

ఏంజీఆర్ పై అచ్చన్నకు ఫిర్యాదు

విశాలాంధ్ర - కొత్తూరు : పాతపట్నం తెలుగుదేశం అబ్యర్ధి నేనే.. రానున్న ఎన్నికల్లో నాకే టికెట్. అంటూ నియోజక వర్గంలోని మాజీ ఎమ్మెల్యే, టీడీపి నియోజకవర్గ ఇంఛార్జి కలమట వేంకట రమణ అనుచరులు, కొందరు ఆ పార్టీ నేతలు శనివారం నిమ్మడా వెళ్లి టీడీపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడుకి నేరుగా ఫిర్యాదు చేశారు. పార్టీ నియజిక వర్గ ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కలమాట ను కాదని తనకు,తనే పార్టీ అభ్యర్థిగా పార్టీ అభ్యర్థిగా దేశం పెద్దలు ఫోటోలతో నున్న ప్రచార రథంపై ఏంజీఆర్ ఊరు, వాడ తిరగడం, ఎన్నికల తరహా ప్రచారం చేయడం తో నియోనికవర్గ దేశం కేడర్ లో అయోమయంలో ఉంది అని టీడీపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు దృష్టికి మూకుమ్మడిగా వీరు ఫిర్యాదు చేశారు. ఇంతా జరుగుతున్నా పార్టీ పెద్దలు తమకేమీ తెలియనట్లు మౌనం వహించడం పారికి నష్టమని కొందరు నేతలు కింజరాపుకు నివేదించారు. పైల లచ్చుమయ్యా, ఎల్.ఎన్. పెట్టి మాజీ జెడ్పిటిసి సివ్వాల తేజేశ్వరరావు, హిరమండలం జెడ్పిటిసి బాబు, కొత్తూరు మండలం టీడీపి ముఖ్య నాయుకులు మాతల గాంధీ, ఆగత ముడి అరుణ్ కుమార్, చింతాడా కోటీశ్వరావు, టి.తిరుపతి రావు, పాత్రుకొండ మోహన్ రావు, నెల్లి అచ్చుత రావు ఉన్నారు.

ఓటీఎస్ పత్రాలు అందజేత

విశాలాంధ్ర - కంచిలి : మండలంలోని బూరగాంలో శనివారం స్థానిక ఎంపీపీ దేవదాసు రెడ్డి చేతులమీదుగా ఓటీఎస్ లబ్ధిదారులకు ధృవ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఓటీఎస్ ప్రయోజనాలన్ను మిగిలిన వారు సైతం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాలంటీర్లు, అధికారులు గ్రామాల్లో ఓటీఎస్ పథకం ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, ఆర్ కే బి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లద్దు కేశవ పాత్రో, నాయకులు వెంకటరావు, డి ధర్మారావు, అభిరామ్, దూర్వసులు, సంతోష్, ఢిల్లీ, మన్మధరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ధాన్యం విక్రయాల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - కంచిలి : ధాన్యం విక్రయించు కునేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని కంచిలి మండల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక జాతీయ రహదారి కూడలి వద్ద రైతు సంఘం నాయకులతో పాటు రైతులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చెబుతున్నది ఒకటి, క్షేత్రస్థాయిలో జరుగుతున్నది ఒకటి అని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పండించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. స్థానిక ఎస్సై చిరంజీవి సంఘటన స్థలానికి చేరుకొని రైతులను వారించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రైతులు తహసీల్దార్ హైమావతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, మండలానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి అవసరం

స్పోర్ట్స్ మీట్ ముగింపు సభలో డీఆర్డీఏ పీడీ విద్యాసాగర్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని డిఆర్డిఏ పిడి డివి విద్యాసాగర్ అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు పట్ల కూడా ఆసక్తి చూపాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మెదడు కూడా చురుకుగా పనిచేస్తుందని చెప్పారు. ఒత్తిడిని దూరం చేసేందుకు ఆత్మస్థైర్యం నింపేందుకు క్రీడలు దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్ని కళాశాల ప్రిన్సిపాల్ బి జానకి రామయ్య, మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి ఆదిలక్ష్మి, విశ్రాంత ప్రిన్సిపాల్ బుడుమూరు శ్రీరామమూర్తి, ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీనివాసరావు, ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి దామోదరరావు, పి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాల నుంచి పది పాలిటెక్నిక్ కళాశాలలకు 435 మంది క్రీడాకారులు 19 గేమ్స్, స్పోర్ట్స్ లో విభాగాల్లో పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారు. ఈ పోటీల్లో ఓవరాల్ స్పోర్ట్స్ చాంపియన్షిప్, గేమ్స్ ఛాంపియన్షిప్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఛాంపియన్షిప్ ను శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ కళాశాల (ఎచ్చెర్ల) కైవసం చేసుకుంది.

ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్ : ఎమ్మెల్యే రెడ్డిశాంతి



విశాలాంధ్ర - ఎల్ఎన్పేట : మండలంలో నూతనంగా మంజూరైన 125 పెన్షన్లు కార్యక్రమం నిర్వహించారు.శనివారం మండల పరిషత్ ఆవరణనందు ముఖ్యఅతిథిగా పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొని పార్టీ క్యాడర్ వాలంటీర్లతో కలిసి కొత్తగా వచ్చిన పెన్షన్లను పంపీణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఆమె దశల వారీగా 3000 వరకు పెన్షన్ని పెంచుకుంటూ పోతానని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచారని ఇచ్చిన మాట ప్రకారం 2000నుండి 2750 వరకు ఈనాడు పెంచారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా మనరాష్ట్రంలో అధిక మొత్తంలో వృద్ధులకు ఒక్కొక్కరికి 2500 రూ పాయిలనుండి 2750 రూపాయిలు పెంచడమే కాకుండా అత్యధిక సంఖ్యలో పెన్షన్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డిదే నని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి జ్యోతిలక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితులు రెడ్డి రామారావు, ఎంపీడీఓ ఆర్.కాళీప్రసాద్, తశీల్దార్ సత్యన్నారాయణ సర్పంచ్లు గుజ్జల యోగేశ్వరరావు, శిమ్మ సాంబశివరావు, ముద్దాడ లక్ష్మణరావు, రెడ్డి సీతారాం, ముగడ జనార్ధనరావు, రెడ్డి లక్ష్మణరావు, కొల్ల లక్ష్మునాయుడు, పెదకోట రాము, సచివాయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందుని జీవితం ఆదర్శనీయం

విశాలాంధ్ర - పొందూరు : స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శంనీయమని పొందూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వసుమర్తి రామమనోహర్ అన్నారు. జాతీయ యువజన వారోత్సవాల సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా యువతకు దిశానిర్దేశం చేశారు. తీరిక సమయాల్లో గ్రంథాలయాలకు వెళ్లి మంచి పుస్తకాలను చదవాలన్నారు.మహా నాయకులను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను సాకారం చేయాలన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.

ఏజీపీగా 'గొండు సత్యన్నారాయణ'

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ఏ.జి.పిగా సీనియర్ న్యాయవాది, గొండు సత్యన్నారాయణను నియ మించటం జరిగింది. గత 33సంవత్సరాల నుండి అడ్వకేట్గా విధులు నిర్వహిస్తున్న సత్యన్నారాయణకు లీగల్, లెజిస్లేటివ్ అఫైర్స్, జ్యూడిసియల్ సెక్రటరీ(అమరావతి) జి.ప్రభాకరరావు ఆదేశాలు జారీ చేశారని సత్యన్నారాయణ తెలిపారు. ఏజిపిగా తన బాధ్యతలు చట్టారీత్యా నిర్వహిస్తానని అన్నారు. ఏజిపిగా నియమితులైన సత్యన్నారాయణకు నరసన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కొంక్యాన జగన్మోహన్ రావు, అడ్వకేట్లు, జి.వి.రమణ, జామి కామేశ్వరరావు, జి.వి.వి.గణేష్ నాయుడు, తూలుగు మధు సూధనరావు, రావాడ కొండల రావు, రోణంకి కృష్ణం నాయుడు, రెడ్డి జగన్నాధం, యాళ్ళ జగన్నాధం, ముద్దాడ కృష్ణతేజ, ధర్మాన వెంకటరమణ, యాళ్ళ నర్సింగరావు తదితరులు అభినందనలు తెలిపారు.

ప్రణతి జ్ఞాపకార్థం విద్యార్థులుకు దుస్తులు వితరణ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలంలోగల దంత ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థిని గొండు ప్రణతి (సర్పంచ్ గొండు మురళి, చాందినిల కుమార్తె) జ్ఞాపకర్థం గొండు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్పంచ్ గొండు చాందని మురళిలు దంత ప్రభుత్వ పాఠశాల లోని సుమారు 120మంది విద్యార్థులుకు అలాగే దాసరిపేట ప్రభుత్వ పాఠశాలలోని 11 మంది విద్యార్థులుకు దుస్తులు వంపిణ చేశారు. గత 8 సంత్సరం లుగా ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలలో ఈ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తోంది. రూ.4 లక్షల నిధులతో పాఠశాలలో ఒక అదనపు భవనాన్ని పునర్నిర్మాణం చేసి పాఠశాలకు అందించడం జరిగింది.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

రాష్ట మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - మందస : మండలంలో హరిపురం ప్రభుత్వాసుపత్రికు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. హరిపురం ప్రభుత్వాసుపత్రిని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం అర్ధరాత్రి ఆకస్మికంగా ప్రసూతి వార్డు, జనరల్ వార్డులను తనిఖీలు నిర్వహించారు. మెడికల్, పారామెడికల్ సిబ్బంది పని తీరును తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సమస్యలను, వైద్యసేవలు సక్రమంగా అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట ఆసుపత్రి సూపరిటెండెంట్ వర్మ, హరిపురం, సీతాతొళి, బాలిగాం సర్పంచ్లు పురుషోత్తం, గణపతి, శేఖర్, ఎంపీటీసీ అప్పన్న, రాములు పాల్గొన్నారు.

మందస పిహెచ్సి డిఎంహెచ్వో తనిఖీ : మందస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శ్రీకాకుళం జిల్లా వైద్యాధికారి బి.మీనాక్షి శనివారం తనిఖీ చేశారు. కిడ్నీవ్యాధుల గురించి, ఓ.పి వివరాలు, డెలివరీ కేసుల, ఆసుపత్రి రికార్డులు ఆమె వైద్యాధికారులు సంతపరావు, శైలజలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి రోగులకు సక్రమంగా సేవలు అందించాలన్నారు.

జాతీయ స్థాయి యోగాలో శ్రీకాంత్ ప్రతిభ

విశాలాంధ్ర - పలాస : జాతీయ స్థాయిలో గత నెల డిసెంబరు 26, 27, 28 తేదీల్లో పాండిచ్చేరిలో నేషనల్ యోగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన యోగా పోటీల్లో ఇచ్చాపురానికి చెందిన మహాంతి శ్రీకాంత్ 4వ స్థానం కైవసం చేసుకొని తన ప్రతిభను చాటారు. ఈయన అంతర్జాతీయ స్థాయి యోగా పోటీల్లో మొదటి స్థానం జాతీయ స్థాయిలో 7 బంగారు పతకాలు సాధించారు. ప్రస్తుతం శ్రీకాంత్ పలువురికి యోగాలో శిక్షణ ఇస్తున్నారు. ప్రతిభ కనబర్చిన శ్రీకాంత్ను మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణదాస్ ప్రసంశించారు.

ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్

మూడు ప్రాజెక్టులకు ఎంపికైన శ్రీ నారాయణ

విశాలాంధ్ర - రణస్థలం : మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ - గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇన్స్పైర్ (ఇన్నోవేషన్స్ ఇన్ సైన్స్ పెర్స్యూట్ ఫర్ ఇన్స్పైర్డ్ రీసెర్చ్) అవార్డ్స్ నందు శ్రీనారాయణ స్కూల్ విద్యార్థుల యొక్క ప్రాజెక్టులు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా మూడు ప్రాజెక్టులు ఒకే ఏడాదిలో ఎంపిక కాబడ్డాయి. ఒకటవ ప్రాజెక్ట్: భద్రాచలం లాస్యమృత వర్షిని, 9వ తరగతి, రెండవ ప్రాజెక్ట్: కోనేటి సౌమ్య, 9వ తరగతి, మూడవ ప్రాజెక్టలి: సనపల మనోహర్, ఆరవ తరగతి, ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10వేలు చొప్పున మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ద్వారా అందించబడుతుంది. ఈ నగదు ప్రోత్సాహంతో వినూత్న ప్రాజెక్టులు తయారు చేసి జిల్లాస్థాయిలో ప్రదర్శించవలసి ఉంటుంది. సైన్స్ లో ముందుండేది శ్రీ నారాయణ- ప్రాజెక్టు తయారీలో ఘనాపాటి శ్రీ నారాయణ ఒకే ఏడాదిలో ముగ్గురు విద్యార్థులు ఇన్స్పైర్ కు ఎంపిక కావడం పట్ల, ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను, పాఠశాల డైరెక్టర్ కెల్ల మంజు భార్గవి, కరస్పాండెంట్ కెల్ల గోవింద, ప్రిన్సిపల్ నాయుడు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ

విశాలాంధ్ర - సోంపేట : మండలం ఇసకలపాలెం గ్రామ పంచాయతీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ట్యాబ్స్ను శనివారం సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ నాడునేడులో జరుగుతున్న పనులు వలన ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని కొనియాడారు. అనంతరం పాఠశాలలో పిల్లలకు గోరుముద్ద పథకం ద్వారా అక్కడ వండే పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపిటిసి ప్రతినిధి తిరుపతి, మత్స్యకార డైరెక్టర్ మద్దు రాజారావు, మాజీ ఎంపిటిసి బైపల్లి రామారావు, సర్పంచ్ అంకమ్మ, వార్డు మెంబర్లు బైపల్లి మంగయ్య, ధర్మారావు, దేవకి, ప్రధానోపాధ్యాయులు కె.జయలక్ష్మి, పిఎంసి కమిటీ చైర్మన్ ఢిల్లీశ్వరి, అధ్యాపక సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : అర్హులైన లబ్ధిదారులకు 7 కొత్త రేషన్కార్డులు గరుడబద్ర సర్పంచ్ గూడ గిరిజ ఈశ్వరరావులు శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతిపత్రాలు అందజేశారని, ఈ వినతిపత్రాలు పరిశీలించి కొత్త రేషన్ కార్డులు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో విఆర్వో గీతాంజలి, కళ్యాణి, మోహన్, స్వాతి, అవినాష్, కె.ఈశ్వరరావులు పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న లింగాలవలస మర్రిబంద

విశాలాంధ్ర - జలుమూరు : లింగాలవలస పంచాయతీ పరిధిలో చల్లవానిపేట జంక్షన్కు సమీపంలో గల మర్రిబంద చెరువు గత కొంతకాలంగా ఆక్రమణలకు గురవుతుది. నాలుగు మండలాల జంక్షన్ సమీపంలో ఉన్న పవిత్రమైనటు వంటి చెరువు ఆక్రమణ గురవుతుంది. గట్లపై పక్కా భవనాలు, చెరువు గర్భంలో శాశ్వత భవనాలు నిర్మాణాలు చేపడుతున్నారు. ఇదే రహదారిపై మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులు పర్యటన సాగిస్తున్నా పట్టిం చుకునే నాధుడు లేడని పలువురు విమర్శిస్తున్నారు. ఎందరికో ఉపయోగపడే ఇటువంటి పవిత్రమైన చెరువులో లక్షలాది విలువచేసే విధంగా ఆక్రమణ దారులు క్రయవిక్రయాలు చేస్తున్నారు. ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి నిత్యం ఏర్పడుతున్నా పాలకులు, అధికారులు చూసి. చూడనట్టు వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తున్నాయి. ఇప్పటికైనా చర్యలు చేపట్టకపోతే మరికొద్ది రోజుల్లో ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లి ఈ చెరువు కాలగర్భంలో కలిసిపోతుందని పలువురు విమర్శలు చేస్తున్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర - హిరమండలం : జనసంక్షేమమే సీఎం జగన్మోహన్రెడ్డి ప్రభుత్వలక్ష్యమని పాతపట్నం నియోజకవర్గశాసన సభ్యులు రెడ్డి శాంతి అన్నారు. శనివారం సాయింత్రం హిరమండలం ఎంపీడీఓ కార్యాలయ అవరణంలో నూతన పింఛను పంపిణీ, పెంచి ఇస్తున్న పింఛను ఎమ్మెల్యే శాంతి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతు సీఎం జగనన్న రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నరని మాట మీద నిలబడి న సీఎం జగన్ మోహన్ రెడ్డే నని మళ్ళీ మళ్ళీ సీఎం జగన్ మోహన్ రెడ్డేనని పాతపట్నం నియోజకవర్గంలో నన్ను మీ అడబిడ్డగా ఆశీర్వదించి మళ్ళీ అసెంబ్లీకి పంపించాలని వేడుకొన్నారు. అనంతరం సుభాలయ ఆర్అండ్ఆర్ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండలఅధ్యక్షులు మీసాల రామకృష్ణ, ఎంపీడీఓ బి.శైలజ, పిఎసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, సచివాలయ కన్వీనర్లు, బూర శ్రీనివాస్, పుల్ల రమణ, కలమటపాల్గుణ రావు, రెడ్డి గడియాసుదీర్, పి.శ్రీరాములు, గ్రామ వాలంటీర్లు, పంచాయతీ సెక్రటరీ లు సచివాలయ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణలో.. ఆశ్రా సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వినియోగ దారుల పరిరక్షణలో స్వచ్ఛంద సంస్థ ఆశ్రా సేవలు అభినందనీయమని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ఆశ్రా సంస్థకు వినియోగ దారుల హక్కులు పరిరక్షణ లో బాగస్వామ్యం చేస్తూ ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరా శాఖ కమీషనర్ హెచ్ అరుణ కుమార్ జారీ చేసిన గుర్తింపు పత్రాన్ని ఆశ్రా శ్రీకాకుళం అధ్యక్షులు డాక్టర్ గంజి ఏజ్రాకు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చేతుల మీదుగా శనివారం అందించారు. వినియోగ దారుల హక్కులు కోసం గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యం గా గిరిజన ప్రాంతాలలో అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా నిరక్షరాస్యులు మోసాలకు గురువుతున్నారని వారికి అవగాహన కల్పించడపై శ్రద్ధ చూపాలన్నారు. సైబర్ నేరాల పై అవగాహన సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వ నిర్వహించే అవగాహనా సదస్సులులో బాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రా ఉపాధ్యక్షులు గేదెల ఇందిరా ప్రసాద్, ఆసరా ప్రతినిధులు ఎల్.రవికుమార్, గజపతి రావు, శాసపు జోగి నాయుడు, డా. జ్యోతి ఫ్రెడరిక్. వారాడ రాజేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఇటీవల యూనివర్సిటీ స్థాయి ఖోఖో పోటీలలో పాల్గొని ప్రతిభ కనబర్చిన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని సౌత్ జోన్ పోటీలకు ఎంపికవ్వడంతో ఆమెను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రబీన్ కుమార్ పాఢీ అధ్వర్యంలో ఘనంగా అభినందించారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని గౌరీ నాయక్ తమిళనాడులో జరగబోయే సౌత్ జోన్ పోటీల్లో కూడా మరింత ఉత్సాహంగా పాల్గొని కళాశాల కీర్తి ఇనుమడింప జేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి సభ్యులు డాక్టర్ నిత్యానంద పట్నాయక్, అధ్యాపకులు పి.రామక్రిష్ణ పాల్గొన్నారు.

కె.నౌపడ భూములకు ఎకరాకు రూ.26 లక్షలు

మూలపేట గ్రామస్తుల పునరావాసం కోసం కొనుగోలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : మూలపేట గ్రామస్తుల పునరావాసం కోసం కె.నౌపడ గ్రామంలోని భూములను ఎకరా భూమి రూ.26 లక్షలకు కొనుగోలుకు ధర నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ శనివారం తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కె.నౌపడ రైతులతో సమావేశం ఏర్పాటు చేయడమైనదని, కె.నౌపడలో పునరావాసం కోసం 54 ఎకరాలు కావలసి ఉండగా 34 ఎకరాల భూములను ఒక ఎకరం భూమి 26 లక్షలకు కొనుగోలుకు ధర నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మిగిలిన భూమిని సేకరణ చేయనున్నట్లు తెలిపారు. శనివారం వచ్చిన మూలపేట భూములకు 26 లక్షలకు వార్తకు వివరణగా మూలపేట గ్రామస్తుల పునరావాసం కోసం కె.నౌపడ గ్రామంలో ఎకరం భూమి 26 లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిపారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు

ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సుర శ్రీనివాసరావు

విశాలాంధ్ర - అరసవల్లి : క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మూడు రోజులుగా జరుగుతున్న క్రీడా పోటీలు శనివారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో విద్యతో పాటు క్రీడలు ఎంత అవసరమని అన్నారు. శారీరక దారుఢ్యంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని చెప్పారు. శ్రీకాకుళం నుంచి కరణం మల్లేశ్వరి, కాశీం ఖాన్ వంటి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు రాణించారని వివరించారు. క్రీడలను టైంపాస్ గా కాకుండా భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని కృషి, పట్టుదలతో రాణించాలని సూచించారు. క్రీడల్లో ఉన్నతంగా రాణిస్తే ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయి అని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా క్రీడాకారుడికి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. శ్రీకాకుళంలో సుమారు పది కాలేజీల నుంచి 441 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. 13 క్రీడ అంశాల్లో క్రీడాకారులు పోటీపడి విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి దామోదర్ రావు, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

108 సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ని కోరిన 108 సిబ్బంది

విశాలాంధ్ర - టెక్కలి : 108 ఉద్యోగులను ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని టెక్కలి నియోజకవర్గ 108 ఉద్యోగులు కోరారు. ఈ మేరకు టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కు శనివారం తన ఆఫీస్ వద్ద కలిసి వినతి పత్రాన్ని 108 ఉద్యోగులు అందజేశారు. అనంతరం 108 సిబ్బంది మాట్లాడుతూ రాత్రనక పగలనక నిస్వార్థంగా పేదలకు గత 17 ఏళ్లుగా సేవలందించిన ఉద్యోగులను చిన్నచిన్న కారణాలు చూపించి టెర్మినేట్ చేయడం, లేదా వేరే జిల్లాలకు ట్రాన్స్ఫర్ చేయడం చాలా బాధాకరం గా ఉందని ఉద్యోగులు వాపోయారు. అందుకు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గం 108 ఉద్యోగులు దేవాది శ్రీనివాసరావు, జోగి ఆదినారాయణ, శ్రీనివాస్ బెహర, కంచరాన వెంకటరమణ, వాన కుమార స్వామి, బొడ్డేపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన పింఛన్ లబ్ధిదారులు బోరుభద్ర లో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో, సర్పంచ్ బుసకల లక్ష్మీ కాంతం, ఎంపిటిసి ప్రతినిది చింతాడ చిన్నారావు, పంచాయతీ కార్యదర్శి వినోద్, వైకాపా నాయకులు బుసకల లక్షయ్య, బర్ల రమణ, నీలకంతము, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

భవనాలను పరిశీలించిన జడ్పీ సీఈవో

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని గొనప పుట్టుగ గ్రామంలో నూతనంగా నిర్మాణ పనులు చేపట్టిన గ్రామ సచివాలయ భవనం, ప్రాథమిక పాఠశాల భవనం లను జడ్పీ సీఈవో ఆర్ వెంకట రామన్, పంచాయతీరాజ్ ఎస్ఈవిఏస్ఎన్.మూర్తి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గొనప పుట్టుగ గ్రామం లో నూతనంగా సచివాలయ భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయని ప్రారంభానికి అనుమతులు ఇప్పించాలని గ్రామ సర్పంచ్ బద్రి ప్రకాష్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నరసన్నపేట పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. సీఎం పేష్యూ నుండి కలెక్టర్ ఆదేశాలు రావడంతో ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భవనాలు పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. పాఠశాల స్థలంలో గ్రామ సచివాల నిర్మాణ పనులు చేపట్టినట్లు అభియోగం ఉందని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ, ఎం ఎస్ కుమార్, డిఈ శ్రీరాములు, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రామచంద్రరావు, ఎంఈఓ ధనుంజయం మజ్జి, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, స్థానిక సర్పంచ్ బద్రి ప్రకాష్, పిఏసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు వెంటనే పెన్షన్ చెల్లించాలని 'ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ' శ్రీకాకుళం జిల్లా డిమాండ్ చేసింది. శనివారం స్థానిక సి.ఐ.టి.యు నగర కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దొంతం పార్వతీశం, మణికొండ ఆదినారాయణ మూర్తి, మాట్లాడుతూ, 7వ తేదీ వచ్చినప్పటికీ ఫించన్ చెల్లించక పోవడం శోచనీయమన్నారు. విశ్రాంత ఉద్యోగులు తమ నెలవారీ ఖర్చుల కోసం ఒకటవ తేదీ కోసం ఎదురు చూస్తుంటారని, పెరుగుతున్న ధరలు, వైద్య ఖర్చులు మరియు ఇతర ఆర్థిక భాధ్యతలు వలన విశ్రాంత ఉద్యోగుల ఆర్థిక సమస్యలు పెరుగుతున్నాయన్నారు. అదనంగా పెరుగుతున్న ఖర్చులకు, కొంత మేరకైనా ఆదుకొనే అదనపు కరువుభత్యం 9 విడతలు బకాయి ఉందని, ఫలితంగా నిజ పెన్షన్ విలువ నానాటికీ తగ్గుతోందని పెన్షన్ దయా బిక్ష కాదని, దశాబ్దాల తరబడి ఉద్యోగి అందించిన సేవలకు ప్రతిఫలం అని సుప్రీం కోర్టు చెప్పిందని గుర్తుచేశారు. విశ్రాంత ఉద్యోగులను ఆదుకోవలసిన భాధ్యత ప్రభుత్వం పై ఉందని అందుచేత ప్రతి నెల ఒకటవ తేదీన తప్పని సరిగా పెన్షన్ చెల్లించాలని, బకాయి ఉన్న 9 విడతలు కరువు భత్యం వెంటనే విడుదలకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో, కోశాధికారి పి.సుధాకర రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్. అనంతరావు, సహాయ కార్య దర్శి పి. నరసింహరావు, కమిటీ సభ్యులు కె.సూర్యారావు, పి. నీలకంటేశ్వర రావు, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రేవ్ కేసులు దర్యాప్తు వేగవంతం : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ఎస్సీ, ఎస్టీ, పొక్సో వంటి తీవ్రమైన నేరాలులో సమగ్రమైన దర్యాప్తుతో కేసులు పరిష్కరించాలని జిల్లా ఎస్పీ.జి. ఆర్. రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయం లో పోలీసు అధికారులుతో జిల్లాలో చోటు చేసుకున్న గ్రేవ్ కేసులైన ఎస్సి,ఎస్టి, పొక్సో మున్నుగు కేసులు నమోదు, దర్యాప్తు, ముద్దాయిలు అరెస్టుల పై సబ్ డివిజన్, సర్కిల్ వారీ పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు కీలక అంశాలపై దిశ నిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దర్యాప్తులో వెల్లడైన అంశములు, సాక్ష్య ఆధారాలు బట్టి కేసు దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి కోర్టులో కేసు యొక్క ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని అధికారులకు సూచించారు. కేసులు దర్యాప్తులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ల సలహాలు సూచనలు పాటిస్తు కేసులు విచారణకు సరైన ఆధారాలతో కేసును బలోపేతం చేయాలని తెలిపారు. ప్రతి కేసులో ఫోరెన్సిక్ నిపుణులు ఆధారాలను కచ్చితంగా పొందాలన్నారు.పొక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో సమగ్రమైన దర్యాప్తుతో కేసులు పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నేరాల నివారణ, నేరస్తులను గుర్తించడానికి సాంకేతిక పరి జ్ఞానంతో నిందుతలను గుర్తుంచాలని పేర్కొన్నారు. మహిళా పోలీసులతో గ్రామ స్థాయిలో మహిళా చట్టాలు, దిశ యాప్‌పై విస్తృతగా అవగాహన కల్పించాలని తెలిపారు. రహదారులపై జరిగే నేరాలను నియంత్రించ దానికి హైవే మొబైల్ నిరంతర గస్తీ నిర్వహించాలని, ప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తు గుర్తించి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పండగ వేళలో పటిష్ఠ చర్యలులి. రానున్న ఎన్నికల సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ, గ్రామలలో పేకాట, కోడి పందాలు శిబిరాలుపై దాడులు నిర్వహించాలని, అక్రమ మద్యం అమ్మకాలు, రవాణా కల్తీ మద్యం అమ్మకాలును ముందుస్తుగ గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్.పి (క్రైమ్) టి.పి. విఠలేశ్వరరావు, డిఎస్పీలు మహేంద్ర మతే, ఎస్. బాలరాజు, సి.హెచ్.జి.వీ ప్రసాదు రావు, శివా రామిరెడ్డి, విజయ కుమార్ వాసు దేవ్,జిల్లా వ్యాప్తంగా ఉన్న సి.ఐ లు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో ఫిబ్రవరి 15 వరకు ధాన్యం సేకరణ కొనసాగాలని, ఈలోగా రైతుల వద్ద నున్న ధాన్యం విక్రయించేలా రైతులకు అవగాహన కల్పించాలని పౌర సరఫరాల శాఖ కమీషనర్ హెచ్.అరుణ్ కుమార్ పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు లేదా స్వచ్ఛంధంగా విక్రయించుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేకుంటే ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన గుర్తుచేశారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని తేల్చిచెప్పారు. ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఫిబ్రవరి 15వరకు కొనసాగుతుందని, ఈలోగా రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకునేలా ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్, సంయుక్త కలెక్టర్ యం.నవీన్, జిల్లా సరఫరాల అధికారి డి.వి.రమణ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.జయంతి, ఏ.పి.మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ కె.యు.పి.రమణి, జిల్లా సహకార అధికారి యస్.సుబ్బారావు, ఉప రవాణా కమీషనర్ సిహెచ్.శ్రీదేవి, రాగోలు పరిశోధన సంస్థ శాస్త్రవేత్త పి.ఉదయ్ బాబు, రౌతు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు : బల్ల గిరిబాబు



విశాలాంధ్ర - పలాస : అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తామని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ఛైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. శనివారం పలాస మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా 240 మందికి పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు, సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో శిష్టు గోపి, బల్లన్న, బమ్మిడి సంతోష్‌లు పాల్గొన్నారు. విశాలాంధ్ర-మందస: జగనన్న పింఛను వారోత్సవాల్లో భాగంగా మందసలో 46, కొంకడాపుట్టిలో 17 నూతనంగా మంజూరైన జగనన్న పింఛన్లు ఎంపిపి డొక్కరి దానయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడివో తిరుమలరావు, జెడ్‌పిటిసి చంద్రమ్మ, వైఎస్ ఎంపిపిలు సీర ప్రసాద్, కొర్నాన ఆదినారాయణ, సర్పంచ్ చెరుకుపల్లి ఎల్లమ్మ, ఈ.వో సత్యనారాయణ, ఎంపిటిసి కంచి బెహరాలు పాల్గొన్నారు.

రాజకీయ కక్ష సాధింపునకు పేదలు బలి

విశాలాంధ్ర - బూర్జ : మండలానికి చెందిన గుత్తావల్లి పంచాయతీలో నదీతీరంలోని నిర్మాణాలాపై రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. అక్రమ నిర్మాణాలను జేసీబీ సాయంతో ఎమ్మార్వో రమణారావు సమక్షంలో శనివారం తొలగించారు.ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ సనపల సురేష్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు ఆక్రమణలను తొలగించామన్నారు. ఇరవై రెండు మందికి నోటీసులు జారీ చెయ్యగా ఇద్దరు కోర్టుకు అపీల్ చేశారని తెలిపారు.మిగతా ఇరవై ఆక్రమణలను తొలగించామన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గోపి మాష్టారు మాట్లాడుతూ నిరుపేదలైన కొందరు అభాగ్యులు నిలువు నీడలేక నదికి ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో తాత్కాలికమైన రేకు షెడ్డులను, పూరి గుడిసెలను ఏర్పాటు చేసుకుని ఏభై ఏళ్లుగా నివాసం ఉంటున్నారని తెలిపారు. అలాంటి నిరుపేదలపై సనపల సురేష్ కుమార్ కక్షగట్టి నదీగర్భమైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్నారంటూ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాడని అన్నారు. పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ప్రశాంతంగా ఉన్న గ్రామం సురేష్ రాక అల్లర్లకు ఆద్యంపోసినట్టైందని వాపోయారు. రాజకీయ కక్షతోనే పేదలను రోడ్డున పడేశాడని ఆరోపించారు.తెలుగుదేశం పార్టీలో టియన్ యస్ ఎఫ్ కార్యదర్శిగా పనిచేసిన సురేష్ కుమార్ ను ప్రవర్తన ఉల్లంఘన కింద పదవినుండి తొలగించడంతో ఇలాంటి చర్యలకు పాల్పడ్డాడని అన్నారు.కేవలం పార్టీకి దూరంచేశారన్న నెపంతో పండగపూట పేదలకు నిలువునీడ లేకుండా చశాడని, అలాంటి వారికి పుట్టగతులుండవని రోడ్డునపడ్డ అభాగ్యులు ఆవేదన వెలుబుచ్చారు.తన సైకో ప్రవర్తనకు గ్రామస్థులు చీత్కరించటంతో తట్టుకోలేని సురేష్ పేదల పొట్టకొట్టాడని స్థానికులు పేర్కొన్నారు. ఈ నిర్మాణాల తొలగింపులో ఎస్సై అశోక్ బాబు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డితోనే పేదల సంక్షేమం : ఎమ్మెల్సీ దువ్వాడ

విశాలాంధ్ర - టెక్కలి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే పేదల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర శాసన మండలి సభ్యులు, టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ. శ్రీనివాస్ అన్నారు. టెక్కలి మేజర్ పంచాయతీ ఆవరణలో పింఛన్ల పంపిణీ వారోత్సవాల్లో భాగంగా మేజర్ పంచాయతీ లో నూతనంగా మంజూరైన పింఛన్ లబ్ధిదారులకు పింఛన్లను ఎమ్మెల్సీ దువ్వాడ. శ్రీనివాస్ చేతులు మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వ తాతల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వృద్ధాప్య పింఛను క్రమం గా పెంచుకుంటూ పోతున్నారని, ఒకటో తారీకు వచ్చేసరికి అవ్వ తాతమ్మలకు వాలంటీర్లు ఇంటికి తీసుకొచ్చి ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం ఎంపీపీ అట్ల సరోజనమ్మ ,టెక్కలి మేజర్ పంచాయతీ సర్పంచ్ గొండేల సుజాత, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, సంబంధిత అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమ సారధి సీఎం జగన్

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్రంలో కులమత రాజకీయ బేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు బోయిన నాగేశ్వరావు, సర్పంచ్ కాళ్ళ సంజీవరావులు అన్నారు. శనివారం కోటబొమ్మాళి మేజరు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి రఘుపాత్రుని యోగేశ్వర రావు ఆద్వర్యంలో నూతనంగా మంజూరైన పించన్లును లబ్ధిదారులకు వారు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదప్రజలకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రూ. 250లు చొప్పున ప్రతీ సంవత్సరం ప్రభుత్వం పించను సొమ్ము పెంచుకుంటూ వచ్చారని, ఈ క్రమంలో 2023 నూతన సంవత్సరం సందర్భంగా రూ. 2500 నుంచి రూ 2750లు పెంచిన సామాజిక పించన్‌తో పాటు నూతనంగా మంజూరైన పించన్లు అందజేయడం జరగుతుందని వారు తెలిపారు. అంతకు ముందు వారు లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనపాన బాలక్రిష్ణ, పట్టణ అధ్యక్షులు దబ్బీరు ప్రదీప్ కుమార్ మరియు వార్డ్ మెంబర్లు కమ్మకట్ల అప్పలరాజురెడ్డి, దాసరి మోహనరావు, పంచి రెడ్డి కృష్ణమూర్తి, చిగురువలసచ అప్పలస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు పండిత్ గోవిందరావు, అనపాన. కర్రయ్య , అనుపాన. రమణ, పిల్లల లక్ష్మణరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు వారాల్లో స్పెషల్ డ్రైవ్ పున: మూల్యాంకన ఫలితాలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థుల స్పెషల్ డ్రైవ్ పున:మూల్యాంకనం ఫలితాలు రెండు వారాల్లోగా విడుదల చేస్తామని వర్సిటీ పరీక్షల విభాగం డీన్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్ తెలిపారు. వర్సిటీలో శనివారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సీహెచ్ ఏ రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో ఫోన్ ఇన్ లైవ్‌లో నిర్వహించిన దయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమంలో పలు విద్యార్థులు అడిగిన సందేహాలకు నివృత్తిచేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ డీన్ ప్రొఫెసర్ పీలా సుజాత, డీన్ డాక్టర్ ఎం.అనూరాధ పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు ధ్వంసంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బెలగాం పంచాయితీ పరిధిలో గల అర్ బెలగాం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ వైఎస్ఆర్సిపి నాయకులు ఏర్పాటు చేసిన రెండు ఫ్లెక్సీలను ధ్వంసం పై కవిటి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బెలగాం సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరరావు తోపాటు వైసీపీ నాయకులు తెలిపారు.తాము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ధ్వంసం పై దర్యాప్తు చేసి గ్రామ పంచాయతీ పరిధిలో శాంతి భద్రతలు విఘాతం కలిగించే వారిపై చర్యలు చేపట్టాలని ఫిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు.

యథేచ్ఛగా భూ ఆక్రమణలు

విశాలాంధ్ర - మందస : మండలంలో భూ కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా సాగుతున్నాయి. బలవంతులు రాజ్యం ఎలుతున్నారు. దోపిడీ అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. మందస జగన్నాధస్వామి ఆలయంలో అర్చకునిగా జీవనం సాగిస్తున్న అమూల్య పాడి భార్య బినోదిని పాడి పేరున మేఘమాల గ్రామం సమీపంలో 5 ఎకరాలు జీడితోట ఉంది. పట్టాదారు పాసుపుస్తకం, అడంగల్ కాపీ ఉంది. భూమి శిస్తులు కూడా చెల్లిస్తున్నారు. ఈ భూమిపై భూ బకాసురులు కన్ను పడింది. ఈ భూమిని ఆక్రమించి వేరో సర్వే నెంబరు పేరుతో మందస సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసేందుకు భూ కబ్జాదారులు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు రెవిన్యూ, పోలీసు శాఖలకు బాధితులు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

9న పలు రైళ్లు రద్దు

విశాలాంధ్ర - పలాస : ఈస్టుకోస్టు రైల్వే శాఖ పరిధిలో ఈ నెల 9వ తేదీన పలు రైళ్లు రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖాధికారులు ప్రకటించారు. ఈ నెల 9న 18531, 18532 నెంబరు డిఎంయు, భువనేశ్వర్ ఇంటర్ సీటీ, బరంపురం - విశాఖ ఎక్స్‌ప్రెస్, విశాఖ-గుణుపూర్ రైళ్లు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణీకులు గమనించాలని కోరారు.

'యువశక్తి'ని విజయవంతం చేయండి : కణితి కిరణ్

విశాలాంధ్ర - టెక్కలి : జనవరి 12న రణస్థలంలో జరుపనున్న యువ శక్తి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టెక్కలి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలతో టెక్కలి జనసేన పార్టీ ఇంచార్జ్ కణితి కిరణ్ శనివారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా బహిరంగ సభ యొక్క ప్రచారకర్త కిరణ్ రాయల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ నిర్వహణ, కార్యకర్తల విధి విధానాలను గూర్చి దిశా నిర్దేశం చేశారు. దేశానికి వెన్నుముఖ లాంటి భావితరాల యువత భవిష్యత్ కోసం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రానున్న రోజుల్లో చేపట్టబోయే బృహత్తర ప్రణాళిక నేపథ్యం గా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారని, ఇప్పటం పార్టీ ఆవిర్భావ సభకు మించి భారీ ఎత్తున సభ నిర్వహించనున్నట్లు కిరణ్ రాయల్ నియోజకవర్గ ప్రజలకు తెలిపారు. అదేవిధంగా యువశక్తి యూత్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు బోడపటి శివదత్, విజయ్ కుమార్, మెట్ట అవినాష్ లు యువశక్తి పోస్టర్ అంశాలపై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అనంతరం కిరణ్ రాయల్ తో కలిసి టెక్కలి బస్ స్టాండ్ కూడలి, ఇందిరాగాంధీ కూడలి లో పోస్టర్ లను ఆటో రిక్షాలకు అతికించడం మరియు విధ్యారులకు, స్థానిక వర్తకులకు, ప్రజలకు యువశక్తి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ నాయకులు అట్టాడ శ్రీధర్, త్రివేణి రావు, గవరయ్య, కుమారస్వామి, కొత్తురు హరి, గొనప చందు, పసుపురెడ్డి సోమేశ్, సలాసన షణ్ముఖ రావు, కల్కి యాదవ్, క్రాంతి, గణపతి తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 15 నాటికి లెవీ పూర్తి చేయాలి



విశాలాంధ్ర - పలాస : జిల్లాలో ఫిబ్రవరి 15 నాటికి లెవీ పూర్తిచేయాలని సివిల్ సప్లై రాష్ట్ర కమిషనర్ హనుమంతు అరుణ్ కుమార్ అధికారులకు ఆదేశించారు. మండలంలోని లక్ష్మీపురం రైతు భరోసా కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను త్వరగా నూర్పులు చేసి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. మండలంలో ఇప్పటివరకు ఎన్ని క్వింటాలు దాన్ని కొనుగోలు చేశారు, మండలంలో ఎన్ని రైస్ మిల్లులు ఉన్నాయి, ఏయే ప్రాంతాల నుంచి ధాన్యం మిల్లులకు వస్తున్నాయి, ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్నారా లేదా తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ వసాయ శాఖ ఏడి మధుసూదన్ రావు తాసిల్దార్ ఎల్ మధుసూదన్ రావు వ్యవసాయ శాఖ ఎఓ పోలారావు, ఎఈఓ పాపారావు, పిఎసిఎస్ అధికారులు సచివాలయం ఉద్యోగులు వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జెమ్స్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తీర్చిదిద్దుతా : డాక్టర్ బొల్లినేని

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : జెమ్స్ ను డీమ్డ్ యూనివర్సిటీగా తీర్చిదిద్దుతానని జెమ్స్ ఆసుపత్రి చీఫ్ మెంటార్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు అన్నారు.ఆసుపత్రిలో అత్యాధునిక ఎమర్జెన్సీ యూనిట్ ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహకారం ఎంతో అవసరమని అన్నారు.శ్రీకాకుళం జిల్లా వాసులు తెలివైన వారని తెలిపారు.వైద్య విద్యార్థులు క్రమశిక్షణ, వృత్తి పట్ల నిబద్ధత, రోజూ దైవ ప్రార్థన, పొదుపు చేయడం, ప్రతి రోగిని తమ కుటుంబ సభ్యులుగా భావించడం అలవర్చుకుని ఉత్తమ వైద్యులుగా రాణించాలని కోరారు.రోగులు తమ పాలిట దేవుళ్ళని అభిప్రాయపడ్డారు. కళాశాల ఫౌండర్ డాక్టర్ కె. సుధీర్ మాట్లాడుతూ అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం గల జెమ్స్ ఆసుపత్రి జిల్లా ప్రజలకు గొప్ప వరమని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ లలితా మాట్లాడుతూ తమ కళాశాలను రాగింగ్ రహితంగా తీర్చిదిద్దామని చెప్పారు. ప్రతీ విద్యార్థి యూజీ చదివేటప్పుడు పీజీ లో సీటు సాధించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు



విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం, దండుగోపాలపురం గ్రామానికి చెందిన వైయస్ఆర్ సిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి పొందల. విజయశంకరరావు (విశ్వేశ్వరరావు) అకాల మృతి వైఎస్ ఆర్ పార్టీకి తీరని లోటు అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి చైర్మన్, కొయ్యి. మొషన్ రాజ్ అన్నారు. శనివారం విశ్వేశ్వరరావు స్వగ్రామమైన దండుగోపాలపురంలో జరిగిన సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇక్కడి నాయకులు ఇచ్చిన సమాచారం మేరకు ఆయన పార్టీకి సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ. శ్రీనివాస్ మాట్లాడుతూ, విశ్వేశ్వరరావు తనతో పాటు జిల్లాలో నాయకులు మరియు, రాష్ట్ర ముఖ్య నాయకులతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నారని, తన ప్రాంతం గురించి తన ప్రాంత ప్రజల అభివృద్ధి గురించి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి, నరసన్నపేట ఎమ్మెల్యే,. జిల్లా పార్టీ అధ్యక్షులు, ధర్మాన. కృష్ణదాస్, జిల్లా పరిషత్ చైర్మన్ పిరియ. విజయ సాయిరాజ్, మాజీ కేంద్ర మంత్రివర్యులు, కిల్లి. కృపారాణి, పాతపట్నం శాసన సభ్యురాలు, రెడ్డి. శాంతి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్, పేరాడ. తిలక్, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయులు (గోవిందరావు), సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వైకాపా నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మేరుగు అప్పారావు, కోత సతీష్, కోత ఇందిర, పొందల రామకృష్ణ, మోడి భాస్కర్ రెడ్డి, మార్పు నాగభూషణరావు, కోత మధుసూదనరావు, ఆరంగి మురళి, తదితరులు పాల్గొన్నారు.

మార్గ దర్శకురాలు 'సావిత్రి భాయ్ పూలే'

విశాలాంధ్ర - నరసన్నపేట : మహిళల విద్య కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన విద్యావేత్త, సావిత్రి భాయ్ పూలే పలువురికి మార్గ దర్శకురాలని యు.టి.ఎఫ్ జిల్లా కోశాధికారి, బమ్మిడి శ్రీరామమూర్తి అన్నారు. శనివారం మండలంలోని నడగాం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి మహిళ ఉపాధ్యాయ దినోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు, ఆర్.దమయంతి, జి.రాజేశ్వరి, ఎం.మాధురి, వి.రమాదేవి, ఎం.కాత్యాయని, కె.కామేశ్వరికి సన్మానం చేశారు. అనంతరం శ్రీరామమూర్తి మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి అంకితం చేసిన సావిత్రిభాయి పూలే సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిహెచ్.వెంకటరమణ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, రాజాపు దమయంతి, యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు, ఏఆర్ఆర్.భూషణరావు, ప్రధాన కార్యదర్శి, కె.ఆదినారాయణ, పి.గోపాలకృష్ణ, ఏపిటిఎఫ్ అధ్యక్షులు, పీస నర్సింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీ గోడ తొలగింపు బిల్లు చెల్లించరూ

విశాలాంధ్ర - పొందూరు : మండలం ధర్మపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ తొలగింపు పనులు చేసి రండి పూర్తయిన అధికారులు బిల్లు చెల్లించడంలో ఇబ్బందులు కలిగిస్తున్నారని వైసీపీ నాయకుడు మొదలవలస మురళీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. 2020 డిసెంబర్ లో ఏం బుక్ చేశారని బిల్లు చెల్లించాలని అధికారులకు అడిగితే ఎంబుక్ పోయిందని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. గడపగడపకు కార్యక్రమంలో స్పీకర్ తమ్మినేని సీతారామకు ఫిర్యాదు చేశామన్నారు. అధికార పార్టీ సభ్యులకి ఇబ్బందులు కలిగిస్తే,సామాన్యుల దుస్థితి ఎలా ఉంటుందో స్పష్టంగా అర్థం అవుతుందని వాపోయారు. జిల్లా అధికారులు ఎం బుక్ మాయం పై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతున్నారు.

వర్సిటీలో 23 నుంచి మిడ్ ఎగ్జామ్స్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, కామర్స్, లా, ఎడ్యుకేషన్, సైన్స్ కళాశాలల విద్యార్థుల మొదటి సెమిస్టర్ మిడ్ ఎగ్జామ్స్ ఈ నెల 23,24,25 తేదీల్లో నిర్వహిస్తున్నామని అకడమిక్ డీన్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య తెలిపారు. సంక్రాంతి సెలవుల దృష్ట్యా ఈ పరీక్షలను రీ షెడ్యూల్ చేశామన్నారు. తొలుత ఈ నెల 9,10,11 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించాల్సిఉన్నప్పటికీ, సంక్రాంతి, సెలవులు కారణంగా ఈ నెల 23 నుంచి ఈ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

జీవామృతంతో నేల సారవంతం

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : కరజాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో 400 ఎంఎల్ ద్రవ జీవామృతం రైతులు తమ పంటలకు ఉపయోగించడం కోసం తయారు చేసుకున్నారు. ముఖ్యంగా జీవామృతం ఉపయోగించడం వలన నేల సారవంతంగా మారి పంటలకు అవసరమైన పోషకాలు అన్నీ కూడా సమృద్ధిగా నేలలో అందుతాయని రైతులకు వ్యవసాయ అధికారులు శివశంకర్ తెలియజేశారు. అలాగే ఈ సహజ సేద్య పద్ధతిలో పంటలు పండించుకోవడం వలన రైతులకు పెట్టుబడులు తగ్గి అధిక ఆదాయం వస్తుందని, ఎరువులు పురుగు మందులు ఉపయోగించి వ్యవసాయం చేయడం వలన రైతులకు పెట్టుబడి అధికమై అలాగే నేల సారవంతం కోల్పోతుందని, రైతులంతా ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో పంటలు పండించాలని శివశంకర్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, రూప, పుష్ప, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వరుని దర్శించుకున్న డీఐజీ

విశాలాంధ్ర- జలుమూరు : దక్షిణ కాశి శ్రీ ముఖలింగేశ్వర క్షేత్రానికి జైల్ల శాఖ డిఐజి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించు కున్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు నాయుడుగారి రాజశేఖర్, అర్చకులు వారి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. శ్రీముఖలింగేశ్వరుని దర్శించుకోవడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. వారి వెంట ఎస్సై పారినాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

జింకిభద్రలో గ్రామసభ

విశాలాంధ్ర - సోంపేట : మండలం జింకిభద్ర గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తామాడ పద్మావతి అధ్యక్షతన శనివారం జరిగిన గ్రామ సభలో వార్డు సభ్యులు, సచివాలయంసిబ్బంది, ప్రజలందరి సమక్షంలో పలు తీర్మానాలు చేశారు. గ్రామం పరిశు భ్రంగా ఉంచుకోవాలని, ప్రజల కోరిక మేరకు ఎవరైతే మురికినీరు, చెత్త రోడ్ల పైకి వదులుతారో, ఆరుబయట, చెరువుగట్లుపైన, స్మశానంలో మలమూత్ర విసర్జన చేస్తారో ఆయా కుటుంబాలకు రేషన్‌బియ్యం, విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని తీర్మానం చేయడం జరిగింది. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రైతుల నుంచి జగనన్న కాలనీ కొరకు సేకరించిన భూమిని కోల్పోయిన రైతులకు, మరియు అర్హత కలిగిన వారికి ఇండ్ల స్థలాలు ఇప్పించుట కొరకు తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాహుకారి జానకిరావు, వార్డు సభ్యులు పాతిన బైరాగి, పోకల బాబూరావు, తామాడ అన్నపూర్ణ, పెదకోట మనీషా, తామాడ సూర్యనారాయణ, ఎన్ఆర్ఇజిఎస్ ఎఫ్ఎ జానకి, ఎన్ని నిర్మల, కె.పద్మ, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, మహిళా పోలీస్ పెద్దఎత్తున ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల నిధులను తిరిగి చెల్లించాలి

- గౌరవవేతనం రూ.15 వేలు ఇవ్వాలి - 23న అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం
- సర్పంచ్ సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ డిమాండ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన రూ .8660 కోట్ల సర్పంచ్ల నిధులు వెంటనే తిరిగి చెల్లించాలని సర్పంచ్ సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ డిమాండ్ చేశారు. నగరంలోని విశాఖ ఎ కాలనీలో ఉన్న ఆయన కార్యాలయంలో శనివారం విలేకరులతో శంకర్ మాట్లాడారు. సర్పంచ్‌లు, ఎంపీ టీసీలకు రూ.15 వేలు గౌరవవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్లు గ్రామ పంచాయితీల కరెంట్ బిల్లులు కట్టవద్దని, పాతపద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వమే క మెంటు బిల్లులను చెల్లించాలని కోరారు. తమ గ్రామానికి సేవ చేద్దామని ఎన్నో ఆశలతో, ఆశయాలతో సంవత్సరన్నర క్రితం ఎన్నికై వచ్చిన సర్పంచ్‌లు పలు ఇబ్బ బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 73, 74 వ రాజ్యాంగ సవరణ చట్టాల ద్వారా సర్పంచ్లకు రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా న్యాయ బద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్లకు ఇవ్వాల్సిన నిధులు, విధులు అధికారాలను ఇవ్వకపోవడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన (2018-2019 నుంచి 2021 2022 వరకు) 14 ,15 వ ఆర్థిక సంఘం నిధులు రూ .8,660 కోట్లను దారి మళ్లించు కోవడం హేయమైన చర్యలు అని తెలిపారు. తన సొంత అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం వాడేసుకోవడంతో గ్రామాలు నిర్వీర్యమై పోతున్నాయని, సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాలులాగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్ల, తీర్మానాలు ఆమోదిస్తూ వాటిని మీడియా సమావేశంలో వివరించారు. రాష్ట్రంలోని గ్రామ పంచా యితీల విద్యుత్ బిల్లులు, క్లాప్ మిత్రల జీతాలు సర్పంచ్‌లు ఎవరూ కట్టవద్దని ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎ.బి రాజేంద్రప్రసాద్ పిలుపుని చ్చారన్నారు. పాత పద్ధతిలోనే గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులు క్లాప్ మిత్రల జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తీర్మానించామన్నారు. గ్రామ పంచాయతీల, సర్పంచ్ల ఆధీనంలోకి గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను తీసుకు రావాలని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద వచ్చే కేంద్రప్రభుత్వ నిధులను ఉపాధి హామీ చట్టం 2006 ప్రకారం, కేంద్ర ప్రభుత్వ గైడెన్స్ ప్రకారం గతంలో మాదిరే గ్రామపంచా యతీలకు, సర్పంచ్ కు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానించామని వివరించారు. గ్రామాల అభివృద్ధికై సర్పంచ్ సమర శంఖారావం అనే పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల సర్పంచ్‌లు ఐక్యంగా డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయాలని తీర్మానించామని చెప్పారు. ఈనెల జనవరి 23న అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నామని, అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులకు ఆహ్వానిస్తున్నామని, ఈ అఖిల పక్ష సమా వేశంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించడం జరుగు తుందని గొండు శంకర్ వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సర్పంచ్ల సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిన్నింటి వెంకట బానోజి నాయుడు, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి రౌతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.